ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -126 | పేజీలు - 8 | వెల - 03/- | సోమవారం18 ఆగస్టు 2025

## రాహుల్ ఆధారాలు చూపాలి లేదంటే
# క్షమాపణలు చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఈసీ**

- అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం...
- ఓటర్లకు ఎల్లప్పుడూ బండరాయిలా అండగా ఉంటామని స్పష్టీకరణ
- బీహార్ ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పక్షపాతం లేదన్న సీఈసీ
- తప్పుడు ప్రచారాలతో తమ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణ
- ఓటర్ల ఫోటోలు బహిరంగంగా ప్రదర్శించడం వ్యక్తిగత గోప్యతకు భంగమేనని ఆగ్రహం
- ఎన్నికల కమిషన్ ఎవరికీ భయపడదు : సీఈసీ జ్ఞానేశ్ కుమార్




న్యూఢిల్లీ **ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):** ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' ఆరోపణలపై ఏడ్రోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. లేదంటే క్షమాపణ చెప్పాలన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఆ ఆరోపణల్లో నిజం లేనట్టేనని వివరించారు. ఓటర్ల మోసం ఆరోపణలు నిరాధారమైనవనీ, రాజకీయ ప్రేరేపితమైనవని చెప్పారు. "మీ ఆరోపణలపై అఫిడవిట్ సమర్పించాలి. లేదా దేశానికి క్షమాపణ చెప్పాలి. మూడో ఆప్షన్ లేదు. ఏడు రోజుల్లోగా అఫిడవిట్ మాకు అందకుంటే దాని అర్థం ఆ ఆరోపణల్లో నిజం లేనట్టే" అని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. ఎన్నికల కమిషన్(ఈసీ) ఎవరికీ భయపడదని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఎన్నికల సమగ్రతకు కమిషన్ నిబద్ధతతో ఉందని చెప్పారు. ఈసీ రాజకీయ పార్టీలకు, ప్రచారాలకు, నిరాధారమైన ఆరోపణలకు భయపడదని అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవని చెప్పారు. మిగతాది 2లో...



## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా
# సీపీ రాధాకృష్ణన్

- ధన్‌ఖడ్ రాజీనామాతో తప్పనిసరి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నిక
- ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్
- సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఫలితాలు
- ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు స్పష్టమైన సంఖ్యాబలం
- గతంలో జార?ండ్ గవర్నర్‌గా, ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్
- ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఇండియా కూటమి

2లో.



2లో.

## ఈ దీపావళికి
# డబుల్ బోనస్

- జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు
- ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని
- ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం
- నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం
- నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను
- సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం

## పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే
# సహించేది లేదు

**ఎమ్మెల్యే తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం**

- జూనియర్ ఎన్టీఆర్ సినిమాపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వివాదాస్పద వ్యాఖ్యలు
- తెలుగు యువత నేతతో మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్
- గ్రూపు రాజకీయాలు, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే సహించేది లేదని స్పష్టీకరణ
- మరో ఇద్దరు ఎమ్మెల్యేల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి



2లో.




## ఉగ్ర లింకుల కేసులో
# వ్యక్తి అరెస్టు

**జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్**

ధర్మవరంలో వెలుగు చూసిన ఉగ్ర కార్యకలాపాలు
బిర్యానీ వ్యాపారి నూర్ మహమ్మద్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

2లో.

## బీజేపీ ని అఫిడవిట్
# అడగరేం?

**ఇసికి ప్రేమతో మోడీ కొత్త చట్టం**



ఔరంగాబాద్:**ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):** కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ఆదివారం రాత్రి బీహార్‌లో ఎన్నికల సంఘం ప్ర ధానాధికారి జ్ఞానేశ్ కుమార్‌పై ఘా టుగా స్పందించారు. ప్రతిపక్షాల పట్ల వివక్ష లేదని ఆయన చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి సాగించే ఓట్ల చోరీకి ఎన్నికల సంఘం సహకరిస్తూ ఉన్నందున అందుకు ప్రత్యుపకారంగా మోడీ ప్రభుత్వం ఏకంగా ఓ చట్టం తీసుకువచ్చిందని చెప్పారు. ఇది పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి తంతు అయిందన్నారు. మిగతాది 2లో...



# రైజింగ్-2047కు దిశా నిర్దేశం

- ఉన్నతస్థాయి సలహా మండలి ఏర్పాటు : ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం
- దువ్వూరి సుబ్బారావు, రఘురామ్ రాజన్, అరుణా రాారు, జయతీ ఘోష్,
- హర్ష మందిర్‌తోపాటు మొత్తం 16 మందితో కౌన్సిల్
- టెక్నాలజీపై ఇండియా స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో భాగస్వామ్యం
- పరిపాలన, ఆర్థిక, విద్య, సాంకేతిక, పర్యావరణ, సామాజిక న్యాయాలపై దృష్టి
- ఎప్పటికప్పుడు మంత్రివర్గానికి సూచనలు, సలహాలుఆర్నెల్లకోసారి సమీక్షలు
- డిసెంబరు 9న ప్రజల ముందుకు విజన్ డాక్యుమెంట్

2లో.

## బనకచర్ల ప్రాజెక్టుపై
# తేల్చాల్సింది కేంద్రమే!

**:విశాఖలో భట్టి కీలక వ్యాఖ్యలు..**

- మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు కట్టాలని స్పష్టీకరణ
- నీటి వాటాలపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రమేనన్న భట్టి
- విశాఖలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసనలో తెలంగాణ డిప్యూటీ సీఎం



**విశాఖఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):**

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతేమిగతాది 2లో...

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# రాహుల్ ఆధారాలు చూపాలి లేదంటే క్షమాపణలు చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)
తమపై అపవాదు వేస్తే సహించ బోమని తెలిపారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగానికి తలవంచుతుంది కానీ రాజకీయ ప్రతీకార చర్యలకు కాదని ఆయన స్పష్టం చేశారు. ఈసీ భుజంపై తుపాకీ పెట్టే రాజకీయాలు చోటు చేసుకున్నాయని చెప్పారు.
ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షాల నుంచి విమర్శలు వినిపి స్తున్న నేపథ్యంలో ఆదివారంనాడిక్కడ నేషనల్ మీడియా సెంటర్ (ఎన్ఎంసీ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, సుఖ్బీర్ సింగ్ సంధు, సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషన్ మనీశ్ గర్గ్, డిప్యూటీ ఎన్నికల కమిషనర్ సంజరు కుమార్, డైరెక్టర్ జనరల్ ఆశిష్ గోయల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ విజరు కుమార్ పాండేలతో కలిసి జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు.
ఎన్నికల కమిషన్ ఎలాంటి వివక్షకు తావివ్వదనీ, తమకు అన్ని పార్టీలూ సమానమేనని సీఈసీ అన్నారు. ఈసీ తటస్థంగా ఉంటూ రాజ్యాంగ బాధ్యతలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం ఎన్నికల కమిషన్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాతే ఏ పార్టీ అయినా పుడుతుందనీ, అలాం టప్పుడు రాజకీయ పార్టీలపై ఎన్నికల కమిషన్ ఎలా వివక్ష చూపిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈసీకి ఏ పార్టీ పట్ల విముఖత ఉండదని చెప్పారు. ఎవరు ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా రాజ్యాంగ బాధ్యతల నుంచి ఈసీ వెనక్కు మళ్లే ప్రసక్తే లేదన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడూ ఓటు నమోదు చేసుకోవాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందని సీఈసీ చెప్పారు. పార్టీల సిద్ధాంతాలు, అఫిలియేషన్‌తో తమకెలాంటి సంబం ధమూ ఉండదనీ, చట్టప్రకారం అందరినీ సమా నంగా చూస్తామని జ్ఞానేశ్ కుమార్ వివరించారు.

### తప్పుడు ఆరోపణలకు భయపడం

బీహార్ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ డబుల్ ఓటింగ్ ఆరోపణలను తోసిపుచ్చారు. ఆరోపణలు చేసేటప్పుడు ప్రూఫ్ ఉండాలనీ, అవి లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. "కొందరు డబుల్ ఓటింగ్ అంటూ ఆరోపణలు చేస్తున్నారు. ప్రూఫ్ అడిగితే జవాబు ఇవ్వడం లేదు. ఇలాంటి తప్పుడు ఆరోపణలకు ఎన్నికల కమిషన్ కానీ, ఓటర్లు కానీ భయపడరు. దేశ ఓటర్లను లక్ష్యంగా పెట్టుకుని ఈసీ భుజంపై తుపాకీ పెట్టే రాజకీయాలు చోటుచే సుకుంటున్నాయి" అని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో దేశ పౌరులు మాత్రమే ఓటు వేసేందుకు అర్హులని చెప్పారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో విదేశీయులు ఎవరైనా దరఖాస్తులు సమర్పిస్తే వారు తమ జాతీయతను తగిన డాక్యుమెంట్లతో సహా రుజువు చేసుకోవాలనీ, వెరిఫికేషన్ తర్వాత నాన్ సిటిజన్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. బీహార్ ఎస్ఐఆర్‌ను విజయవంతం చేసేందుకు ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. ఎన్ని ఆరోపణలు వచ్చినా తాము పని చేసుకుంటూ వెళ్తామనీ, ఈసీ పారదర్శకంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఓటర్ల జాబితాపై 28,370 మంది అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఓటరు జాబితాను బూత్ లెవల్ అధికారులు(బీఎల్ఓలు), పార్టీలు, ఏజెంట్లు కలిసి పరిశీలిస్తారన్నారు.

### మరో 15 రోజులు మాత్రమే

బీహార్ ముసాయిదా ఎన్నికల జాబితాలో సవరణలకు మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని సీఈసీ తెలిపారు. అన్ని పార్టీలకూ సమానంగా ఈసీ తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పారు. బీహార్ ఎస్ఐఆర్ కింద ముసాయిదా ఎన్నికల జాబితాపై ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి అనుమానాలు ఉన్నా తమను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సీసీటీవీ ఫుటేజ్‌ను షేర్ చేయకపోవడానికి ఓటర్ల ప్రయి వసీని కాపాడాలన్నదే కారణమని అన్నారు. మెషీన్-రీడబుల్ ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి సుప్రీంకోర్టు 2019లో చాలా స్పష్టంగా చెప్పిందనీ, ఇందువల్ల ఓటర్ల ప్రయివసీకి భంగం కలుగుతుందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొందని గుర్తు చేశారు. గత కొద్ది రోజులుగా పలువురు ఓటర్ల ఫోటోలు వాడుకుంటూ వాటిని మీడియాకు ఫార్వర్డ్ చేస్తుండటం చూస్తున్నామనీ, అలాంటప్పుడు మన తల్లులు, ఆడకూతుళ్ల ఫోటోలతో కూడిన సీసీటీవీ ఫుటేజ్‌ను కమిషన్ షేర్ చేయాలా? అని ఆయన ప్రశ్నించారు.

### ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌పై..

పశ్చిమబెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎప్పుడు నిర్వహించాలనేది ఈసీ నిర్ణయిస్తుందనీ, తగిన సమయంలో నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఎన్నికల జాబితాను సవరించడం ఈసీ పని అని ఒక ప్రశ్నకు జ్ఞానేశ్ కుమార్ బదులిచ్చారు.

### నన్నే అడుగుతున్నారెందుకు?: రాహుల్ గాంధీ

రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రారంభించిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఈసీపై విమర్శలు గుప్పించారు. తనను మాత్రమే ఈసీ అఫిడవిట్ సమర్పించాలని డిమాండ్ చేస్తోందని, బీజేపీ నేతలు కొద్దిరోజుల క్రితం ప్రెస్‌మీట్ పెట్టినప్పుడు వాళ్లను అఫిడవిట్ ఎందుకు అడగలేదని ఆయన ప్రశ్నించారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

(మొదటి పేజీ తరువాయి)
గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు.
అయితే, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి



వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు.

### 'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న భట్టి

ఇదే పర్యటనలో, భట్టి విక్రమార్క ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం పౌర హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చడం ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపించారు. ఈ విషయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు.

# రైజింగ్-2047కు దిశా నిర్దేశం

**● ఉన్నతస్థాయి సలహా మండలి ఏర్పాటు : ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం**

**ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):**
అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూనే అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకోసం రైజింగ్ తెలంగాణ -2047 నినాదాన్ని ప్రభుత్వం ఎత్తుకుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాలతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాలు, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనపై కూడా దృష్టి సారించాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబరు 9న ప్రజల ముందు ఉంచుతామని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. యూపీఎ హయాంలో నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఆ కౌన్సిల్ ఇచ్చిన సలహాలు సూచనలతోపాటు వామపక్షాల ఒత్తిడి మేరకు ఉపాధి హామీ, ఆహార, అటవీ, సమాచార హక్కు చట్టాలను నాటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇప్పుడు అదే తరహాలో రాష్ట్రంలో సైతం ఒక సలహా మండలిని ఏర్పాటు చేయడం ద్వారా.. దీర్ఘకాలంలో తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం.అందుకే ఆయా రంగాల్లో నిపుణులైన ప్రముఖుల అభిప్రాయాలు, తెలంగాణ ప్రజల అవసరాలు, వనరుల ప్రాతిపదికన విజన్ డాక్యుమెంట్‌ను రూపొం దిస్తున్నట్టు తెలిసింది. ఇందుకనుగుణంగా ప్రభు త్వానికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలను ఇస్తూ, ఎప్పుడైనా ఎక్కడైనా లోపాలు తలెత్తి, పొరపాట్లు దొర్లితే వాటిని సరిదిద్ది, దిశా నిర్దేశం చేసేందుకు వీలుగా దేశంలోని వివిధ రంగాల్లో నిష్ణాణితులైన వారితో ఒక ఉన్నతస్థాయి సలహా మండలి (హై పవర్డ్ అడ్వైజరీ కౌన్సిల్)ని ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. సంబంధిత ఆర్డర్‌ను జులై 25న ప్రభుత్వం ఆమోదించింది. ఆర్బీఐ మాజీ గవర్నర్లు, ప్రముఖ ఆర్థిక వేత్తలు డాక్టర్ దువ్వూరి సుబ్బారావు, డాక్టర్ రఘురామ్ రాజన్, సామాజిక కార్యకర్త, ఆర్టీఐ యాక్టివిస్ట్ అరుణా రారు, సమ్మిళిత వృద్ధి, ఆహార భద్రత నిపుణురాలు ప్రొఫెసర్ జయతీ ఘోష్, హక్కుల కార్యకర్త, ప్రముఖ న్యాయవాది హర్ష మందిర్‌తోపాటు మొత్తం 16 మంది ఈ కౌన్సిల్‌లో సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు వారితో ప్రభుత్వం సంప్రదింపులు జరిపింది. కౌన్సిల్‌లో ఉండటానికి వారందరూ అంగీకరించినట్టు తెలిసింది. రాష్ట్రంలో పరిపాలన, ఆర్థిక, విద్య, సాంకేతిక, పర్యావరణ, సామాజిక న్యాయం తదితరాంశాలను ఈ కౌన్సిల్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తుంది. ఇందుకవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అందించనుంది. కాగా విజన్ డాక్యుమెంట్ -2047కు సంబంధించిన క్యాబినెట్ నోట్‌ను జూన్ 23న ప్రభుత్వం ఆమోదించింది. దానిపై ప్రస్తుతం వివిధ స్థాయిల్లో పలు రంగాల్లోని నిపుణులు వర్క్ షాప్‌లు నిర్వహిస్తున్నారు.

# బీజేపీ ని అఫిడవిట్ అడగరేం?

(మొదటి పేజీ తరువాయి)
ఎన్నికల సంఘం చర్యలపై ఎవరూ ఎటువంటి చర్యలకు పాల్పడకుండా పూర్తి స్థాయి రక్షణ కల్పించే చట్టాన్ని కేంద్రం మోడీ సారథ్యంలో తీసుకువచ్చింది. ఇది ఇసిని కాపాడే లోపాయికారి ఒప్పందం ఫలితం అని విమర్శించారు. తమ ఓటరు అధికార్ యాత్ర మొదటి రోజు ముగింపు సందర్భంగా ఆయన ఔరంగాబాద్‌లో మాట్లాడారు. సిఇసి వ్యాఖ్యలపై, అఫడవిట్ సమర్పించాలనే సవాలుపై స్పందించారు. తనను అఫిడవిట్ అడుగుతున్నారు . మరి బిజెపి నేతలు ఓట్ల అక్రమాల ఆరోపణలకు దిగితే వాటిపై ఎన్నికల సంఘం ఎందుకు స్పందించలేదని రాహుల్ ప్రశ్నించారు. బిజెపి అధికారం కోసం ఓట్ల చోరీ జరిగిందనేది నిజం. ఇసిని రక్షించేందుకు బిజెపి సర్కారు చట్టం తీసుకువచ్చిందనేది మరీ పచ్చి నిజం అని తేల్చిచెప్పారు. బిజెపికి ఓ న్యాయం, ఇతర పార్టీలకు మరో న్యాయం చేస్తూ అన్ని పార్టీలూ తమకు ఒక్కటే అని సిఇసి చెప్పడం ప్రజాస్వామ్యం పట్ల పరిహాసమే అన్నారు. తన చర్యలను సమర్థించుకునేందుకు ఎన్నికల సంఘం విలేకరులసమావేశం పెట్టింది. మంచిదే అయితే ఇందులోనూ అసత్యాలకు దిగారు కదా అని రాహుల్ విమర్శించారు.ఎన్నికల ప్రక్రియల సిసిటివీ ఫుటేజ్‌ల నిబంధనల చట్టంలో ప్రభుత్వం ఎందుకు మార్పులు తలపెట్టిందని తాను ఈ విషయాన్ని సిఇసిని ప్రశ్నిస్తున్నానని చెప్పారు. సిసిటీవీ ఫుటేజ్‌లు చూపెట్టడకుండా ఇసికి రక్షణ కల్పించారు. ఎందుకంటే అవి వెలుగులోకి వస్తే బిజెపి అక్రమాలు బయటపడుతాయని, అధికారానికి గండి పడుతుందనే భయం అని విమర్శించారు. ఓట్ల చోరీ క్రమంలోనే ఇప్పుడు అప్పటి చట్టం గురించి కూడా జాతికి తెలియాల్సి ఉందన్నారు. దేశంలోని ఏ కోర్టులో కూడా ఎన్నికల సంఘం చర్యలపై వ్యాజ్యాలు దాఖలు కాకుండా చట్టం తీసుకురావడం అసాధారణమా కాదా? ఇది ఏ స్థాయి వివక్షత అని రాహుల్ నిలదీశారు. అమిత్ షా, మోడీలు సాగిస్తోన్న దేశ వ్యాప్త ఓట్ల చోరీకి ఎన్నికల సంఘం బాసటగా ఉన్నందునే , అందుకు స్పందనగా 2023 చట్టం వచ్చిందని రాహుల్ చెప్పారు. దీనితో పలు ఇంతకు ముందటి నిబంధనలు లేకుండా పోయ్యాయి. ఓట్ల కోసం బిజెపి ఆగడాలకు వత్తాసు పలికే ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించేందుకు వీలు లేకుండా పోయిందన్నారు. తమది అంబేద్కర్ రాజ్యాంగ రక్షణ పోరు, వారిది అధికార భద్రతా వెంపర్లాట అని విమర్శించారు. ఇందుకు ఎన్నికల సంఘం రక్షణ కవచం కావడం దారుణం అన్నారు. ఒక వ్యక్తి ఒక ఓటు కోసం కాంగ్రెస్ ఉద్యమం ఆగబోదన్నారు.

# ఉగ్ర లింకుల కేసులో వ్యక్తి అరెస్టు

## జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్




**శ్రీ సత్యసాయి ప్రతినిధి, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):**
ఉగ్ర లింకుల కేసులో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నూర్ మహమ్మద్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో భారీ భద్రత మధ్య నూర్ మహమ్మద్ ని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. పాకిస్తాన్ లోని ఉగ్రవాద సంస్థలతో చాటింగ్ చేస్తూ పట్టుబడ్డాడు. ఎన్ ఐ ఏ కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి కీలక సమాచారం అందడంతో అప్రమత్తమైన ధర్మవరం పోలీసుల గత కొన్ని రోజులుగా నిగా పెట్టారు. అందులో భాగంగానే ధర్మవరం పోలీసులు ఉగ్రవాద భావజాలాన్ని అరికట్టే క్రమంలో, అనుమానితులపై నిఘా ఉంచారు. ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వాట్సాప్ గ్రూపుల్లో చురుకుగా పాల్గొని, జిహాదీ సిద్ధాంతాలకు సంబంధించిన ప్రచార పుస్తకాలను ఉంచుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ధర్మవరం ఇంచార్జ్ డీఎస్పీ నరసింగప్ప తో కలిసి జిల్లా ఎస్పీ వివరాలను వెల్లడించారు. శనివారం ఉదయం 5 గంటలకు ధర్మవరం ఇంచార్జి డి ఎస్ పి యు.నరసింగప్ప రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ వారికి రాబడిన సమాచారం మేరకు స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి డి.నెం.20/511 వద్ద గల ఇంటిని రైడ్ సెర్చ్ ,తనిఖీ చేశారు. తనిఖీలో కొత్వాల్ నూర్ మహమ్మద్ (42) తండ్రి లేట్ కొత్వాల్ ఆమీర్ ,ముస్లిం (సున్నీ), డి.నెం.20/511, లోనికోటలో వ్యక్తి పట్టుబడ్డాడన్నారు. అతను పాకిస్థాన్‌లోని బ్యాన్ చేసిన ఉగ్రవాద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న అనేక వాట్సాప్ గ్రూపుల్లో సభ్యత్వం కలిగి ఉన్నట్లు అంగీకరించాడన్నారు. ఈ గ్రూపుల్లో ఉగ్రవాద భావజాలం, దేశ వ్యతిరేక ప్రచారం, జిహాదీ ప్రేరేపణ జరుగుతున్నట్లు వెల్లడైందన్నారు.మొబైల్ ఫోన్, జిహాదీ భావజాలం, ఉగ్రవాద సంస్థల ప్రచారం ఉన్న నిషేధిత సాహిత్యం గల బుక్ ను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.ధర్మవరం %×% టౌన్ పోలీస్ స్టేషన్‌లో సి ఆర్.ఎన్ ఓ.170/2025 యు/ఎస్ ఈ సి 152, 196 (1)(%ఖ%), 196 (2) ఆర్/డబ్ల్యు 3(5) బి ఎన్ ఎస్, సెక్షన్ 13, 38, 39 అన్ లా ఫాల్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్ట్ 1967 ప్రకారం నమోదు చేసామన్నారు. ముద్దాయిని అరెస్ట్ చేసి కదిరి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం జడ్జి 14 రోజులు రిమాండుకు ఆదేశించడంతో ముద్దాయిని భారీ భద్రత మధ్య పోలీసులు కడప సెంట్రల్ జైలుకు తరలించారన్నారు. ముద్దాయి నుండి స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ ను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించామన్నారు, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్ నివేదిక వచ్చిన తర్వాత అతని పాత్ర ఏ మేరకు ఉంది.ఎవరెవరితో సంబంధాలు కలిగి ఉన్నాడు. ఇతర ఉగ్రవాద లింకులు తదితర వివరాలను వెల్లడిస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎస్పి నరసింగప్ప, టూ టౌన్ సిఐ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్ పై గుర్తు తెలియని మృతదేహం

**మహానంది, ఆగస్ట్17, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలం గాజులపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో ట్రాక్ పై గుర్తు తెలియని మృతదేహం గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. ఆదివారం ఉదయం ట్రైన్ లో ప్రయాణిస్తున్న గుర్తు తెలియని ప్రయాణికుడు ప్రమాద వశాత్తు కింద పడటంతో మృతిచెందినట్లు తెలుస్తుంది. స్థానికుల సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్ట్ మార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే సహించేది లేదు

**ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీలో గ్రూపు రాజకీయాలు, అంతర్గత విభేదాలపై ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, వర్గ పోరును ప్రోత్సహించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పనితీరుపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.
వివరాల్లోకి వెళితే, 'వార్ 2' సినిమా విడుదల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తెలుగు యువత నాయకుడు గుత్తా ధనుంజయ నాయుడుతో ఫోన్‌లో మాట్లాడిన ఆడియో సంభాషణ ఒకటి బయటకు వచ్చింది. లోకేశ్ గురించి మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని, అనంతపురంలో సినిమా ప్రదర్శనకు వీల్లేదంటూ ఎమ్మెల్యే తీవ్రమైన భాషలో హెచ్చరించినట్లు ఆ ఆడియోలో ఉంది. ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ అంశం చంద్రబాబు దృష్టికి వెళ్లినట్టు తాజా పరిణామాల ద్వారా అర్థమవుతోంది. అనంతపురంతో పాటు ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ నియోజకవర్గాల ఎమ్మెల్యేల తీరుపై కూడా ఆయన అసహనంగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నేతల వ్యక్తిగత చర్యల వల్ల పార్టీకి నష్టం వాటిల్లితే, ఆ భారాన్ని పార్టీ ఎందుకు మోయాలని ఆయన సూటిగా ప్రశ్నించినట్లు సమాచారం. ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ **ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):**
భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఖరారు చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన జార?ండ్ గవర్నర్‌గా, 1998 నుంచి 2004 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు సంఖ్యాబలం స్పష్టంగా ఉంది. సుమారు 422 మంది సభ్యుల మద్దతు ఉండటంతో రాధాకృష్ణన్ విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 7న విడుదల చేసింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ కాగా, ఆగస్టు 22న నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నిక జరగనుంది.మరోవైపు, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి కూడా తమ తరఫున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఎన్డీఏకు ఉన్న బలమైన సంఖ్యాబలం ముందు ప్రతిపక్ష అభ్యర్థి గెలుపు కష్టమేనని అర్థమవుతోంది.

# ఈ దీపావళికి డబుల్ బోనస్

**జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు**

ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు.ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
సోమవారం18 ఆగస్టు 2025

# ఏకకాలంలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్స్ 23 మోటార్ సైకిల్లు స్వాధీనం

**శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు పోలీసులు అండగా ఉంటారనే భరోసా కల్పించేందుకు కార్డెన్ సర్చ్ ఆపరేషన్**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**






**నంద్యాల క్రైం, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బైయటిపేట నందు, నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో దేవనగర్ నందు నేటి తెల్లవారుజామున ఏకకాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించిన, నేరాలలో పాల్గొన్న , చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో అనగా గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం మొదలగు వాటికి సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. అనంతరం సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పిస్తూ సైబర్ క్రైమ్,రోడ్డు ప్రమాదాలు పై స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, 3 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, ఇతర సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**






**నంద్యాల క్రైం, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## భానుముక్కల గ్రామ జ్యోతిరత్నం పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య





**పాములపాడు ఆగస్టు 17 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, భానుముక్కల గ్రామంలో నిన్నటి రోజున జ్యోతిరత్నం అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ఇంటి వద్దకు వెళ్లి, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ఆయన కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజవర్గం టిడిపి మహిళా నాయకురాలు డాక్టర్ డి.వనజ, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీందర్ రెడ్డి, నాయకులు బండ్లమూరి.వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఎ -రవీంద్ర, తదితర నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

## చిన్నారిని కాపాడిన కానిస్టేబుల్




**నంద్యాల క్రైం, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):** కర్ణాటక రాష్ట్రం, బీజాపూర్ ప్రాంతానికి చెందిన రాజు అను వ్యక్తి తన కుటుంబ సభ్యులతో పాటు మహానంది దేవాలయానికి దర్శన నిమిత్తం వచ్చారు. ఆదివారం ఒక సంవత్సరం వయసు గల వారి పిల్లవాడు కారులో నిద్రపోతూ ఉండగా, వారి కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులను కారు వద్ద వుంచి మిగతావారు దర్శన నిమిత్తం వెళ్లారు. కొద్దిసేపటి తరువాత కారు వద్ద ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా కారు డోర్లు అన్ని మూసివేసి పిల్లవానిని కారులోనే వదిలిపెట్టి దేవాలయం పరిసరాల వెళ్లారు. కొద్దిసేపటికి కారులో వున్న పిల్లవాడు నిద్రలేచి ఏడుస్తూ ఉండగా గమనించిన స్థానికులు అటుగా వెళుతున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు విషయం తెలుపగా, వెంటనే సదరు కానిస్టేబుల్ మహానంది ఎస్ఐకి తెలిపి వారి సూచనలతో కారుకు ఉన్న సైడ్ అద్దం పగలగొట్టి పిల్లవానిని కారులో నుంచి బయటకు తీశారు. సదరు పిల్లవానికి ప్రాణాపాయం తప్పినట్లు అయినదని సమాచారం.

## కల్లూరు ఏరియా వార్డులలో షరీఫ్ నగర్ రోడ్లు నందు స్కూలు పక్కన సిసి రోడ్లు పరిస్థితి మురుగు కాలువ

**కల్లూరు ప్రతినిధి, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు నగరంలో 52 వార్డులు ఉన్నాయి అందులో కల్లూరు ఏరియా వార్డులలో ముఖ్యంగా షరీఫ్ నగర్ వార్డ్ ఏరియా స్కూల్ పక్కన సందు అటువైపు వెంకటేశ్వర నగర్ ఉంది ఈ సందులో మురికి నీరు నిలిచి ఉంది ఈ నీరు మురుగు కాలువ లేక ఇటు పోవడం లేదు ఇందువలన ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు ఈ మార్గం గుండా స్కూల్ కి వెళ్తుంటారు ఈ మార్గంలోనే ఆటోలు స్కూటర్లు వెలుతుంటాయి ఆ సందర్భంలో కొందరు కింద పడటం మరికొందరికి ఆ మురికి నీరు మీద పడటం జరుగుతుంది ఆ సందర్భంలో నీరు జనాల మీద పడడం జరుగుతుంటాయి ఆ నీరు మురుగునీరు కావడం వలన అందులోను నిలిచిన నీరు కావడం వలన పడిన వారికి చర్మ వ్యాధులు వస్తాయి ఈ మురుగునీరు ఉండటం వలన దోమలు ఈగలు అధికమవుతున్నాయి ఆ సందర్భంలో అక్కడ నివసించే ప్రజలు కు,డెంగు మలేరియా వివిధ జబ్బుల బారిన పడుతున్నారని, మరియొక సందర్భంలో మురుగునీరు ఇంటి గోడలపై పడుతున్నాయి దాని వలన గోడలు దెబ్బ తినడానికి కారణం అవుతుంది, కనుక తక్షణమే ఈ ఇక్కడి సమస్య తీరాలంటే డ్రైనేజీ కాలువ నిర్వహించాలని ఇక్కడ నివసించే ప్రజలు అనారోగ్యాలు కాపాడాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కర్నూలు సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు షరీఫ్ నగర్ శాఖ కార్యదర్శి నూర్జహాన్ రబియా, జనాభి ఏరియా ప్రజలు వసంతమ్మ, సులోచన, జయలక్ష్మి, లలిత, ఎసై అమ్మ సుంకలమ్మ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలి : సిఐటియు

**అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి - కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే స్కీం వర్కర్లకు 26వేలు వేతనం ఇవ్వాలి**

**- కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలి - ప్రభుత్వ రంగాన్ని కాపాడి ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి**

**-సిఐటియు జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం**



**పాములపాడు ఆగస్టు 17 రిపబ్లిక్ న్యూస్:-** కార్మికులు అంత ఏకమై తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం కార్మికులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పాములపాడులోని, బత్తిన సుదర్శనం మీటింగ్ హాల్లో సిఐటియు మండల సభ శనివారం నిర్వహించారు. ముందుగా సిఐటియు జెండాను స్థానిక నెమలి వెంకటరెడ్డి భవన్ ముందు సిఐటియు జిల్లా అధ్యక్షుడు- యేసురత్నం ఆవిష్కరించారు. అనంతరం మండల సమావేశంలో యేసు రత్నం మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సిఐటియు 1970 సంవత్సరంలో ఏర్పడిందన్నారు. 1970 సంవత్సరంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ సమయంలో కూడా కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగించిన ఏకైక కార్మికుల సంఘం సిఐటియు అని ఆయన గుర్తు చేశారు. సిఐటియు నినాదం కార్మికుల ఐకమత్యం పోరాటం అన్నారు కార్మికులంతా ఐక్యంగా శక్తివంతమై బలమైన సంఘటితంగా ఏర్పడి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. కార్మికులందరూ దేశంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు విధానాలను అర్థం చేసుకొని మసులుకోవాలన్నారు. 1991 సంవత్సరంలో నూతన ఆర్థిక విధానం వల్ల పెన్షన్ విధానం తొలగించబడిందని దానిని మరల పునరుద్ధించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు గ్రాట్యుటీ, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ వ్యవస్థను రద్దు పరచాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడి ప్రైవేట్ కరణం వ్యతిరేకించాలన్నారు. జులై 9న జరిగిన సమ్మెతో కార్మికులంతా ఏకం కావడంతో ఐకమత్యం చాటారని కొనియాడారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పింది. తప్ప వాటిని అమలులోనికి తీసుకురావడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. ప్రస్తుతం దేశం నిరుద్యోగ భారతదేశంగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 4 లేబర్ కోడ్ లను రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ స్కీం రద్దు పరచాలన్నారు పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా పని చేస్తూ కార్మికులకు మాత్రం ఉద్యోగ,ఉపాధి అవకాశాలను గండి కొడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న తరగతి ఉద్యోగులైన ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ ఉద్యోగుల విషయంలో రాజకీయ జోక్యం ఉండకూడదు అన్నారు. కార్మికులపైన పనిభారం అధికంగా ఉందని దానిని తొలగించాలన్నారు. సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయని కార్మికులంతా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా శాఖ కార్యదర్శి డి.స్వామన్న, వివిధ రంగాల కార్మిక నాయకులు పాల్గొన్నారు. సీఐటీయూ మండల నూతన కమిటీ ఎన్నిక బత్తిన సుదర్శనం మీటింగ్ హాల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో సిఐటియు మండల నూతన కమిటీని ఎన్నిక చేసుకోవడం జరిగింది. సిఐటియు మండల అధ్యక్షులుగా బి.శివలక్ష్మి, మండల కార్యదర్శిగా ఎం.రాజు, మండల ఉపాధ్యక్షులుగా తిరుపతయ్య, పరమేశ్వరుడు, సహాయ కార్యదర్శులుగా వెంగమ్మ, రమణ రమణ బాయి లను అలాగే మౌలాలి,రమణలను వీఆర్ఏల నుంచి నాగశేషులు,అన్వర్ లను భవన కార్మికుల నుంచి ఆవులయ్య, ఆర్డబ్ల్యూఎస్ నుంచి నాగన్న,సురేష్ లను స్వచ్ఛభారత్ నుంచి నాగమణి,రమణమ్మలను అంగన్వాడీల నుంచి ఎన్నుకోవడం జరిగిందని సిఐటియు మండల అధ్యక్షులు బి.శివలక్ష్మి తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా 08 పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్, సెర్చ్ నిర్వహణ

**56 మోటార్ సైకిళ్ళు, 27 మద్యం బాటిళ్లు, 30 లీటర్ల నాటు సారాయి స్వాధీనం**

**శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు పోలీసులు అండగా ఉంటారనే భరోసా కల్పించేందుకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**






**నంద్యాల క్రైం, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు బారోసా కల్పించేందుకు, ప్రతి ప్రాంతంలో పోలీసులు ప్రజల మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ పెంపొందించడం, నేరాల నియంత్రణలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున నంద్యాల జిల్లా వ్యాప్తంగా 08 పోలీసు స్టేషన్ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు**

1. నంద్యాల సబ్ డివిజన్ నంద్యాల పట్టణ కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైయటిపేట నందు, 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవ నగర్ నందు ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్లు నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 23 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.
2. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టిడ్కో ఇళ్ల ప్రాంతాలలో, కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మీర్జాపురం గ్రామం నందు ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 08 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.
3. డోన్ సబ్ డివిజన్ నందు జలదుర్గం, ఎన్.రాచర్ల, అవుకు, ప్యాపిలి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయా అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 26 మోటార్ సైకిళ్లను, 27 క్వాటర్ బాటిల్లు, 30 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించిన, నేరాలలో పాల్గొన్న ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో అనగా గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం మొదలగు వాటికి సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. అనంతరం సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పిస్తూ సైబర్ క్రైమ్,రోడ్డు ప్రమాదాల పై స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని ప్రజలకు తెలియజేశారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తున్నారా? తస్మాత్ జాగ్రత్త

**కౌన్సిలింగ్ తో పాటు జరిమాన తప్పదు**

**నంద్యాల ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్**

**47 మందికి కౌన్సిలింగ్ 2,01,400/- జరిమాన**

**మైనర్లకు వాహనాలు ఇచ్చినా, మైనర్లు వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం**

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**



నంద్యాల క్రైం, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని మైనర్ డ్రైవింగ్ నియంత్రణ చేయాలనే సదుద్దేశంతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ నందు 47 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడడం జరిగింది. వారిని నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సమావేశపరిచి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడంతోపాటు 2,01,400/- జరిమాన విధించడం జరిగింది. మరల ఇదే విధంగా మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై, వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కారణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై పూర్తి చర్యలు తీసుకోబడతాయన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు. రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం కొరకు ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది.

# వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో పాములపాడులో
# "బాబు షూరిటీ -మోసం గ్యారంటీ"ఇంటింటి ప్రచారం

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ప్రయాణికులు లేక వెలవెల బోతున్న క్యాబ్ స్టాండ్లు, ఆటో స్టాండ్లు.**

**క్యాబ్ ల డ్రైవర్లకు, ఆటోల డ్రైవర్లకు ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించాలి:-**

**టీ.నాగరాజు(వైసీపీ మండల కన్వీనర్), సయ్యద్.ముర్తుజాఅలీ (మండల కో అప్టెడ్ మెంబర్).**

**పాములపాడు ఆగస్టు 17 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండల కేంద్రంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్- టిఎన్ఆర్.నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాలీ ల ఆధ్వర్యంలో "బాబు షూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా గ్రామ నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ టి.నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్- సయ్యద్.ముర్తుజాఅలీ లు మాట్లాడుతూ ఎన్నికల ముందు అబద్ధపు హామీలు ఇచ్చి గెలిచారన్నారు. ఉచిత ఇసుక ఇస్తామని కేవలం వారి నాయకులకు కాంట్రాక్టర్లు అప్పజెప్పారని అన్నారు. ఇప్పుడు టన్ను ఇసుక 1100 రూపాయలు ఉందన్నారు. తల్లికి వందనం పథకంలో కూడా కొంతమందికి మాత్రమే అందించారన్నారు. రైతు భరోసా కూడా కొంతమంది రైతులకే డబ్బులు పడ్డాయని ఇంకా ఉచిత సబ్సిడీ ఎవరికి ఇస్తున్నారో కూడా అర్థం కావడం లేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో ఆటో స్టాండ్లు, క్యాబ్



స్టాండ్లు వెలవెల పోతున్నాయని, క్యాబ్ వాలాల, ఆటో వాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వైయస్సార్సీపి మండల కన్వీనర్ టి.నాగరాజు, మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి లు అన్నారువారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ లోఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించడంతో ఆ ప్రభావం క్యాబ్ లపై,ఆటోలపై, పడిందన్నారు. ప్రయాణికులతో రద్దీగా ఉండే ఆటో స్టాండ్లు, క్యాబ్ ల స్టాండ్లు వెలవెలబోయాయన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకం కారణంగా క్యాబ్ ల,ఆటోల యజమానులు, డ్రైవర్లను ఇరుకున పడేసిందన్నారు. ఆటోలు, క్యాబ్ లు అద్దెకు తీసుకుని తిప్పే వారికి కనీసం అద్దె చెల్లించడానికి కూడా కిరాయి రాని పరిస్థితి నెలకొందన్నారు.క్యాబ్ డ్రైవర్లు మూడు నెలల ఒకసారి ప్రభుత్వానికి 8700/- రూపాయలు రోడ్డు టాక్స్ కడుతున్నారని, కనుక ఈ టాక్స్ ను కూడా తగ్గించాలన్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో తమ పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉందని, ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని, తబకు ఆర్థిక చేయూత అందించాలని ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు కోరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు జంషీర్, ముర్తుజావలి, సయ్యద్.రసూల్, ఎస్.సుకుర్ భాష, ఆదం భాష, మౌలాలి, మక్బూల్ భాష, శంకర్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీయుడబ్ల్యుజె ఆధ్వర్యంలో అన్నదానం

**ఆసుపత్రిలో పేద రోగులకు అన్నదానం అభినందనీయం.- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్**

**నంద్యాల ఆగస్టు 17 (రిపబ్లిక్ న్యూస్) :**
ఏపీడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు అన్నదానం అభినందనీయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్లుజె) వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా సర్వజన ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె జిల్లా గౌరవాధ్యక్షులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ బాషా, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు, సీనియర్ పాత్రికేయులు యం. వి. రమణారెడ్డిలతో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఏపీయుడబ్లుజె ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం అభినందనీయమని, జర్నలిస్టులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. 68 సంవత్సరాలు పూర్తి చేసుకుని 69వ వసంతంలోకి వెళుతున్న ఏపీయుడబ్లుజె సంఘానికి అభినందనలు తెలిపారు. ఎందరో సీనియర్ పాత్రికేయులు ఈ సంస్థలో ఉండడం వల్ల సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జర్నలిస్టులకు నంద్యాల ప్రాంతంలో ఇంటి స్థలాలిచ్చే విషయాన్ని మంత్రి



ఫరూక్ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఎపియుడబ్లుజె నాయకులు మధు, చలం బాబు, జనార్ధన్ రెడ్డి, ఉస్మాన్ బాషాలు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే సంస్థలో పనిచేయడం గర్వకారణమని, విలేకరుల అభివృద్ధికి తోడ్పాటు అందించే సంస్థ ఏపీడబ్ల్యూజే అని పేర్కొన్నారు. ఆగస్టు 17,1957 సంవత్సరంలో ఏపీయుడబ్లుజె ఆవిర్భవించిందని, అప్పటి నుండి ప్రతి ఏటా ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నట్లు వివరించారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలిచ్చి ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంస్థల్లో రాయితీలు ఇవ్వాలని తదితర సంక్షేమ పథకాల కోసం ఎపియుడబ్లుజె పోరాడుతుందని, అలాగే జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఫిరోజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్లుజె నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికలాంగుడి భూమిపై పోలీస్ ఉద్యోగి దౌర్జన్యం

**అతనికి సహకరిస్తూ బంగారుపాళ్యం ఎస్. ఐ. అరాచకం.**







**బంగారుపాళ్యం మండల్ ఆగస్టు 17( రిపబ్లిక్ న్యూస్ ):**
చిత్తూర్ జిల్లా, బంగారుపాళ్యం మండలం, కరిడివారిపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు సుందరరాజ్ కి చెందిన రెండున్నార ఎకరా పొలంపై తన పొలానికి రోడ్ మార్గం ఉందంటూ అదే గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ కన్య కుమార్ దౌర్జన్యం చేస్తూ గత రెండు వారాలుగా కన్యా కుమార్ మరియు అతని భార్య సురోమియా కలసి సుందరాజ్ నీ వేధిస్తూ అతని కుటుంబం మీద దాడి చేస్తామని బెదిరిస్తూ ఉన్నారు ఈ నేపథ్యంలో కలెక్టర్ గారికి అర్జీ ఇచ్చినారు కలెక్టర్ గారు స్పందించి మీకు న్యాయం చేయకరుస్తామని చెప్పారు కన్యా కుమార్ ఇద్దరు కానిస్టేబుల్ తో పాటు వచ్చి తన భూమిలో ఉన్న సర్వే రాళ్లను పెరికేశారు ఈ నేపథ్యంలో సుందర్ రాజ్ మరియు అతని కుటుంబంలో వెంటనే స్పందించి తాసిల్దార్ గారికి చెప్పడానికి వెళ్ళినప్పుడు తాసిల్దార్ కారు ఎమ్మార్వో ఆఫీస్ పరిధిలో కూడా రావద్దు అని బయటికి పొమ్మని కఠినంగా చెప్పారు మరుసటి రెండు రోజుల్లోనే అతడు కానిస్టేబుల్ ఎస్సై తో పాటు వచ్చి కంచి కంచెలు వేశారు ఈ నేపథ్యంలో వాళ్లు ఎందుకు సార్ ఇలా చేస్తారు ఏమైనా నోటీస్ ఉంది కొంచెం చూపించేసి చేయండి అని చెప్పుతుండగానే నువ్వేమి చెప్పడం నీ స్థాయి ఏమిటి నా స్థాయి ఏమిటి అంటూ వికలాంగుడిని దూరంతో సారు ఈ నేపథ్యంలో తన పెద్ద కుమార్తె ఏం సార్ అరాచకం చేస్తున్నారని ప్రశ్నించి వీడియో వీడియో తీస్తుంటే ఆ మొబైల్ తీసుకొని అన్ని వివరాలను డిలీట్ చేసి నా యొక్క పనికి ఏదైనా ప్రమాదం వచ్చినట్టయితే నీకు జీవితమే లేకుండా చేస్తాను అని మెడికల్ సీట్ కదా నువ్వు సాధారణ వాచ్మెన్ కూడా అవ్వలేవు అని చెబుతూ ఆమెను చెస్ట్ మీద పట్టి తోశాడు వాళ్లు మా నాన్న వికలాంగుడు నడిచే దానికి కూడా కానీ వాడు మా ఇంటికి దారి వదలండి అని ఎంత మాత్రం బ్రతిమాలిన వాళ్ళు కొంచెం కూడా కనికరించకుండా పురుషుగా ప్రవర్తించారు సుందరజ్ కుట్టుమిషన్ ఇంటికి వెళ్లలేక బయటికి వెళ్లలేక రాత్రంతా ఆ చేనుబట్టి తిండి లేక ఉన్నారు వాళ్లకు భారతీయ అంబేద్కర్ సేన మరియు వి సీ కే పార్టీ అండగా ఉంటూ భారతీయ అంబేద్కర్ సేన చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు
కె పి ఎల్ దేవా ఓదార్చారు మీకు న్యాయం చేస్తామని చెప్పారు

## సుజిత్ రావు పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు

**మెట్ పల్లి:- ఆగస్టు 17 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ రోజు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు ,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్టుపల్లి మాజీ పట్టణ అధ్యక్షుడు కతుబుద్దీన్ పాషా టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,కల్లెడ గంగాధర్,బైండ్ల శ్రీకాంత్, మామిడాల శ్రీనివాస్,సమీర్ సర్కార్,రాకేష్,శ్రీనివాస్ కాంగ్రెస్ తదితరులు ఉన్నారు.



# పుంగనూరు నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ సమీక్ష సమావేశం.



**పుంగనూరు ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 17** రాష్ట్రస్థాయి ఆదేశాల మేరకు పుంగనూరు నియోజకవర్గ కి విచ్చేసిన ముఖ్య అతిథి గద్దల నాగభూషణం గారు చిత్తూరు జిల్లా అధ్యక్షులు పి సురేంద్రబాబు గారు కోశాధికారి బాబు గారు బీఎస్పీ గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని బలపరచడానికి సలహాలు సూచనలు బహుజనలో రాజ్యాధికారంలోకి వస్తే వాళ్లకి లభించే ఫలితాలు ప్రతి ఒకటి రాజకీయంతో ముడిపడి ఉంటుందని క్లుప్తంగా వివరంగా వివరించడం జరిగినది. అలాగే పుంగనూరు నియోజకవర్గం లో అసెంబ్లీ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఇన్చార్జి వసంతపల్లి సురేష్ గారు అధ్యక్షులుగా ఆ అంజప్ప గారు మహానంది గారు ఉపాధ్యక్షులుగా బాలు గారు కోశాధికారిగా ఇన్చార్జి 2 షమీర్ గారు వివి ఎఫ్ కో కన్వీనర్ శ్రీనివాసులు గారు ప్రధాన కార్యదర్శి కృష్ణ అన్నగారు ఎన్నుకోవడం జరిగింది

# ఆగస్టు 27వ తారీఖున జరగబోయే వినాయక చవితి అనుమతి తప్పనిసరి

**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల గ్రామాలలో ఆగస్టు 27వ, జరగబోయే వినాయక చవితి కి వేడుకలకు వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు పోలీసు వారి అనుమతి పొందాలని ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో సూచించారు, వినాయక చవితి పర్వదినాన గ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు నిమజ్జనం రోజున విగ్రహాలను పోలీసుల సూచనలు మేరకు ఊరేగించాలన్నారు




## అంగరంగ వైభవంగా జరిగిన రాజనాల బండ తిరునాళ్లు





**పుంగనూరు ప్రతినిధి 17 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలంలోని వెంగళపల్లి గ్రామపంచాయతీ చెందిన రాజనాల బండ తిరునాళ్లు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా కన్నుల పండగ జరిగింది. దశాబ్దాల నుంచి ఏడు గ్రామాల ప్రజల ఆచారంగా వస్తున్న ఈ తిరునాళ్లను మొదటిసారి తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే నిర్వహించబడింది. స్వామివారిని ఊరేగింపు చేసి,ఉట్లోస్తావం నిర్వహించి, పాకిమాను ఎక్కి ఎంతో ఘనంగా తిరుణాల వేడుకలను నిర్వహించారు. ఈ పండుగకు వేలాది మంది ప్రజలు వచ్చి శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు.

# వర్షాకాలం లో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలంలో అన్ని గ్రామాల్లో వర్షాకాలం నేపథ్యంలో పంట పొలాల దగ్గర రైతులు అప్రమత్తంగా ఉండాలని ఓర్వకల్లు విద్యుత్ ఏఈ సునీల్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు, విద్యుత్ షాక్ లు తగలకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, పొలాల్లో విద్యుత్ తీగలు తెగిపడితే దూరంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ ఫారంలదగ్గరకు వెళ్లకూడదు, రైతులు విద్యుత్ సమస్యలను సొంతంగా పరిష్కరించడానికి ప్రయత్నించకూడదని, సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలో శ్రీమతి పరసాకస్తూరమ్మ 5వ వర్ధంతి సభ మెగాఉచిత వైద్య శిబిరం

**తెలంగాణ రాష్ట్ర కార్మికుల గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి**




**తిరుపతి పట్టణం ఆగస్టు 17 (రిపబ్లిక్ న్యూస్ )** మాజీ మంత్రి వర్యులు గౌరవనీ శ్రీ పరస రత్నం గారి అమ్మగారైన స్వర్గీయ పరస కస్తూరమ్మ గారి అయిదవ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 17వ తేదీన మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ తిరుపతి నందు ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మాత్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారిని సన్మానిస్తున్న మహాసముద్రం కృష్ణన్ రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ మరియు వల్లత్తూర్ ఉదయ్ కుమార్ బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసరి చెన్నకేశవులు గారు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబల్లి అశోక్ బాబు గారు రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటపాటి శ్రీనివాసరావు గారు గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హేమాద్రి గారు బిఎస్పి బంగారుపాలెం మండలం అధ్యక్షులు బాలు గారు హ్యూమన్ రైట్స్ వారు కలిసి దృశ్యాలతో ఘనంగా సన్మానించడం జరిగినది



# సోదరుని కుమార్తె వివాహంలో పాల్గొన్న నెట్టెం రఘురాం







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు17 (రిపబ్లిక్ న్యూస్)** నిన్నటి రోజున గుంటూరు కన్వెన్షన్ నందు మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, నెట్టెం రఘురామ్ సోదరుడు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్, వీణ కుమారి దంపతుల కుమార్తె డా.శ్రావణి వెడ్స్ డా.శ్రీనివాస్ ల వివాహ రిసెప్షన్ వేడుకలో జాతీయ తెలుగుదేశం రాజకీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ తొండెపు దశరథ జనార్ధన్ తో పాటు పాల్గొని నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపిన గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటికొండ శాసన సభ్యులు తెనాలి శ్రవణ్ కుమార్ కేంద్ర గ్రామీణ అభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సోదరుడు పెమ్మసాని రవికుమార్ నరసరావుపేట %వీ% లావు శ్రీకృష్ణదేవరాయలు ఉమ్మడి కృష్ణ గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు విజయవాడ ఈస్ట్ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పెద్దకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ కడప డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి గుంటూరు డిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ప్రకాశం జిల్లా డిసిసిబి చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ డాక్టర్ శ్రావణి డాక్టర్ శ్రీనివాసులకు రాష్ట్ర తెలుగుదేశం నేతల ద్వారా నూతన వధూవరులకు వివాహ కానుకను అందజేశారు

## ప్రమాణ పూర్తిగా ఇకపై వివాదాలకు గొడవలకు దూరంగా ఉంటాం

### అంటున్న గత కేసుల నేపథ్యంలో సమశ్యాత్మక వివాదాల్లో చర్యలలో పాల్గొన్న వ్యక్తులు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, క్రైమ్ ఆగస్టు17 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటివారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఈరోజు పోలీసు వారు కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీసు వారు మాట్లాడుతూ నందిగామ టౌన్ మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ వైవివియల్ నాయుడు, ఇతర సిబ్బంది కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉచిత శిబిరాలతో పేదలకు వైద్యం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు17 (రిపబ్లిక్ న్యూస్)**
ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వైద్యం అందజేయడమేలక్ష్యమని, శ్రీసత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వాసిరెడ్డి ప్రసాద్, గుత్తికొండ రాంబాబు పిలుపునిచ్చారు. చందర్లపాడు మండలంలోని కోనాయపాలెంలో ఆదివారం సూపర్ స్పెషాలిటీ వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు సీతారామ్, యోగేంద్ర, వెంకటరమణ, ప్రేమ్ సాయి, రమ్యలతో కలిసి శిబిరాన్ని మాజీ జడ్పీటీసీ వాసిరెడ్డి ప్రసాద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ రాంబాబు లు ప్రారంబించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువ మంది పేద ప్రజలు చికిత్స పొందాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 800 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో ఆధునిక పరీకరాలతో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. వాసిరెడ్డి ప్రసాద్ గుత్తికొండ రాంబాబులు డాక్టర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుముఖం పట్టిన మునేరు



**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ప్రతినిధి, ఆగస్టు17 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలోకురుస్తున్న భారీ వర్షాలకు నిన్న మున్నేరుకు భారీ వరద వచ్చి చేరుకున్నది, దీనితో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు. కాగా ఉదయానికి మునేరు వరద ఉధృతి తగ్గుముఖం పట్టినది. లింగాల బ్రిడ్జిపై కూడా రాకపోకలు కొనసాగుతున్నాయి.

# పీ4 నుంచి మరో విజయ ప్రస్థానం

## - 5,465 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా కృష్ణా మిల్క్ యూనియన్

### - గ్రామీణ నిరుపేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కొత్త ప్రయాణం

### - ఈ మార్గదర్శనం ఎందరికో స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు17(రిపబ్లిక్ న్యూస్)**
పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పీ4 విధానంలో మరో మైలురాయి. పాలు, పాల ఉత్పత్తులను విక్రయిస్తూ పాడి రైతుల సంక్షేమంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ పీ4లో మేము సైతం అంటూ 5,465 గ్రామీణ బంగారు కుటుంబాలకు మార్గదర్శనం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చింది. ఈ మేరకు కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు తాజాగా నందిగామ మండలం, మునగచర్లలో జరిగిన సామూహిక గోకులం కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు ప్రమాణ పత్రాలు అందజేశారు. వత్సవాయి మండలం నుంచి 1,524 బంగారు కుటుంబాలు, పెనుగంచిప్రోలు మండలం నుంచి 1,192, విస్సన్నపేట మండలం నుంచి 1,255, విజయవాడ గ్రామీణ మండలం నుంచి 747, చందర్లపాడు నుంచి 747 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంజనేయులు ప్రకటించారు. బంగారు కుటుంబాల ఆర్థికస్థితిగతులను అధ్యయనం చేసి. వారి జీవితాలను సాధికారత దిశగా నడిపించేందుకు అవసరమైన చేయూత అందించనున్నట్లు పేర్కొన్నారు. పాడి పశువుల కొనుగోలుకు కేడీసీసీ ద్వారా ఇచ్చే రూ.లక్ష చొప్పున రుణాలకు సంబంధించి వడ్డీని యూనియన్ భరిస్తుందన్నారు. పశు గ్రాసంతో పాటు పశు వైద్యసేవలు వంటి విషయాలపై యూనియన్ ప్రత్యేకంగా దృష్టిసారిస్తుందని. అవసరం మేరకు సామూహిక గోకులాలు ఏర్పాటుచేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపిస్తామన్నారు. మహిళా పాడి రైతులను కూడా పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని. పాడితో కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి అడుగులువేస్తామన్నారు. బంగారు కుటుంబాలకు చెందిన సభ్యులకు అవసరం మేరకు ఆరోగ్య సేవలు కూడా అందిస్తామని వివరించారు. మేలు జాతి పశు సంతతి, పాల ఉత్పత్తి వృద్ధికి వీలుగా పెయ్యి దూడలు పుట్టేలా లక్ష డోసుల లింగ నిర్ధారిత వీర్యాన్ని అందించేందుకు రూ.కోటి సహాయాన్ని కూడా కృష్ణా మిల్క్ యూనియన్ ప్రకటించింది. రూ. 150 విలువైన ఒక్కో డోసుకు రూ.100 రాయితీ ఇవ్వనున్నట్లు వివరించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రాన్ని మార్చే సత్తా పాడి పరిశ్రమకు ఉందని. ఈ నేపథ్యంలో పాడితో పేదరికాన్ని తరిమికొట్టాలనే సంకల్పంతో వేల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిన కృష్ణా మిల్క్ యూనియన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని యూనియన్లు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, వ్యక్తులు. ఇలా మనసున్న ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

## పలు శుభకార్యాలకు హాజరైన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)









**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు17 (రిపబ్లిక్ న్యూస్)** నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, వివిధ శుభకార్యాలలో పాల్గొన్నారు.పెనుగంచిప్రోలు గ్రామంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ నందు అనుమాల సత్యనారాయణ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్నారు.జగ్గయ్యపేట పట్టణం చెరువు బజారులో మిట్టగూడెం నివాసి వేట వెంకయ్య కుమార్తె వివాహ వేడుకలో హాజరయ్యారు.జగ్గయ్యపేట పట్టణ మార్కెట్ యార్డు నందు, షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన పొన్నెబోయిన శ్రీనివాసరావు కుమార్తె వివాహమహోత్సవంలో పాల్గొన్నారు.జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని షేక్ బడేమియా స్వగృహంలో వారి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు.

## ఈ నెల 18వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు17 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ నెల 18 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక : జిల్లా కలెక్టర్



**తిరుపతి ఆగస్టు 17 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల18 వ తేదీన సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా కేంద్రం తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్లో స్వీకరించే అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు తిరుపతి లో జరగనున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా మీ కోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు, నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

## ఆరణి మదన్ బర్త్ డే సందర్భంగా అన్నదానం



**తిరుపతి ఆగస్టు 17 (రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడు, జనసేన పార్టీ యువ నాయకులు ఆరణి మదన్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం రుయా ఆస్పత్రి వద్ద అన్నదానం నిర్వహించారు. జనసేన నాయకులు అన్నదానం ఏర్పాటు చేయగా ఆరణి జగన్ పేదలకు అన్నదాన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, సుధా, బాలిశెట్టి కిషోర్, బండ్ల లక్ష్మీపతి, వూసా మాధవ రావు, కార్పోరేటర్ సికె రేవతి, తిరుత్తణి వేణు, సుమన్ బాబు, దూది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మండల ఆర్ఎంపీ పిఎంపి వైద్యుల ఆద్వర్యంలో ఎంపీ అర్వింద్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు.



**మెట్టుపల్లి ఆగస్టు 17 (రిపబ్లిక్ న్యూస్ )** మెట్ పల్లి మండల ఆర్ఎంపీ పీఎంపి వైద్యుల ఆద్వర్యంలో మన ఎంపీ అర్వి%శీ%ద్ ధర్మపురి దంపతుల పెళ్లిరోజు వేడుకలు మెట్ పల్లి మండల బీజేపీ అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి సమక్షంలో వైద్యులు ఘనంగా నిర్వహించగా ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.యాదగిరి బాబు జిల్లా ప్రధానకార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ జిల్లా కార్యద్శి పీసు రాజేందర్ రెడ్డి లు పాల్గొనగా వైద్యులు పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి మన ఎంపీ అర్వింద్ ధర్మపురి మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వీరి అసోసియేషన్ మండల అధ్యక్షులు డా.బండి శంకర్,జిల్లా అధ్యక్షులు డా.గాజంగి రాజ మల్లయ్య, పులి సంజీవ్, నరసింహ రెడ్డి, జిన్నా శ్రీకాంత్ బీజేపీ సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్,జంగిటి శ్రీధర్, మల్లేష్,తెడ్డు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా కోగంటి సత్యనారాయణ (బాబు)



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, ఆగస్టు17 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా కోగంటి సత్యనారాయణ (బాబు) నూతనంగా నియమితులైన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోగంటి రామారావు, మాగంటి బాబు, మాగంటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దంత వైద్యశాల వైద్య పరికరాలు సరఫరా నిమిత్తం టెండర్ లకు ఆహ్వానం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు17 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలోని ప్రభుత్వ దంత వైద్యశాల, వైద్యశాల కు మందులు, వైద్య పరికరాలు సరఫరా నిమిత్తం టెండర్లను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్లు వేయటానికి ఆసక్తిగల అభ్యర్థులు రూ.2000 చెల్లించి టెండర్ ఫారం ను సోమవారం నుండి ప్రభుత్వ దంత వైద్యశాల, ఆసుపత్రి కార్యాలయంలో పొందగలరు.

# ఏకంబరి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం








స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**బషీరాబాద్ ఆగష్టు 17 (రిపబ్లిక్ న్యూస్ )**
బషీరాబాద్ మండలం నీళ్లపల్లి ఏకంబరి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కావడం జరిగింది. ప్రతి సం శ్రావణ మాసం నెల మొత్తం భక్తి శ్రద్ధాలతో ఎలాంటి మాంసాహారం తీసుకోకుండా శ్రావణ మాసం మొత్తం పూజలు నిర్వహించి భక్తులు చివరి సోమవారం రోజున ఏకంబరి స్వామి వారిని తెలంగాణ, కర్ణాటక నుండి భక్తులు దర్శించుకొని స్వామి వారి సన్నిధిలో భోజనాలు వండుకొని తిని శ్రావణ మాసం ను వదిలేసే సాంప్రదాయం ఎన్నో సంవత్సరాలు గా కొన సాగుతున్నది. ఈ సం కూడా భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం నుండి జాతర ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి అని శ్రావణ మాసం చివరి సోమవారం న ప్రతేక పూజలు నిర్వహించడం జరుగుతుందనీ సాయంత్రం 4 గంటలకు రాథోత్సవ కార్యక్రమం ఉంటుందనీ మంగళవారం వరకు జాతర ఉత్సవాలు కొనసాగుతాయాన్ని ఈ సందర్బంగా పేర్కొన్నారు పేర్కొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలిసి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బీర్నంది నరసింహ చారి, ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, కమిటి సభ్యులు ఆది శ్రీనివాస్ కు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు: కటుకం దివాకర్, నేతి శ్రీనివాస్, చిలువేరి విజయ్ కుమార్, గొడికే రాములు, కోట గంగాధర్ పద్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణం, మహిపాల్ రెడ్డి ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ కార్డుతో ఆధార్ కార్డు లింక్ చేయాలి

## చీఫ్ ఎలక్షన్ కమిషన్ కు లేఖరాసిన మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి




**రాయికల్ పట్టణం. ఆగస్టు 17. ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం బోగస్ ఓట్లతో కొన్ని పార్టీలు గెలవాలని చూస్తున్నాయని మాజీ మంత్రి జీవన్ రెడ్డిఆరోపించారు ఆధార్ కార్డును ఓటర్ జాబితాతో లింకు చేయాలని కోరుతూ మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శనివారం చీఫ్ ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాశారు. దేశంలో పార్లమెంటు, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటర్ జాబితాను పారదర్శకంగా రూపొందించి ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛ పూరిత వాతావరణంలో వినియోగించుకునేలా చర్యలు తీసుకునే బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉందన్నారు. దేశంలో ప్రతి సంక్షేమ పథకానికి లబ్ధిదారుల ఎంపికకు ఆధారంగా భావించే ఆధార్ కార్డును ఎన్నికల కమిషన్ బీహార్ రాష్ట్రానికి సంబంధించి ఓటర్ లిస్టు స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్లో ఓటర్ గుర్తింపు కార్డు జాబితాలో ఆధార్ కార్డును గుర్తింపు కార్డుగా పరిగణలోకి తీసుకోకుండా 65 లక్షల ఓటర్ల పేర్లను ఓటర్ జాబితా నుండి తొలగించడం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాయడమేనన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన అనంతరం అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణలో రెండు చోట్ల ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల సంఖ్య లక్షలు ఉండటంతో వారు శాసనసభ. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఆస్కారం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇటు పట్టణాల్లో, అటు గ్రామాల్లో రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న ఓటర్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావితం చూపే అవకాశం ఉన్నందున ఆధార్ కార్డును ఓటర్ జాబితాకు లింకు చేయడం ద్వారా ఓటు డూప్లికేసిని నిలువరింప చేయవచ్చని లేఖలో పేర్కొన్నారు

# పిఎస్ హెచ్ ఎం ఏ రాష్ట్ర కార్య వర్గ ఎన్నికలు

## ఎన్నికల అధికారిగా నూతి మల్లన్న




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగష్టు 17(రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక పాఠశాలల హెడమాస్టర్స్ అసోషియేషన్ ఎన్నికలు హైదరాబాద్ లో ఆదివారం రోజున జరిగాయి ఇట్టి సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గనికి ఎన్నికల అధికారిగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లన్న రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికలకు అధికారిగా వ్యవహరించి విజయవంతంగా నిర్వహించి పలువురి ప్రశంసలు అందుకున్నారు అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు బి.మురళీధర్ రచ్చ మురళి తో పాటు ఎన్నికల అధికారి నూతి మల్లన్నను కూడా వివిధ జిల్లాల నుండి విచ్చేసిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులతో బాటు రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# వరద దాటికి కొట్టుకుపోయిన రోడ్డు

## స్వచ్ఛందంగా రోడ్డు బాగు చేసుకున్న గ్రామస్తులు.



**పొన్న 17 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలోని పొన్నా గ్రామంలో భారీ వర్షానికి రోడ్లు కొట్టుకుపోవడం జరిగినది. పొన్నా నుండి కామాగిరి వెళ్లే రోడ్డు వరద దాటికి కొట్టుకుపోయింది. ఈ దారి గుండా రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామస్థులే స్వచ్ఛందంగా తెగిపోయిన రోడ్డును బండరాళ్లతో నింపి, మట్టి తవ్వి తాత్కాలికంగా రోడ్డును బాగు చేసుకున్న. పొన్నా నుండి కామగిరి వెళ్లే రోడ్డు మార్గంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి పొన్న నుండి కామగిరి వరకు రోడ్డు వేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యం అందలాదిమంది ఇదే మార్గాన పంట పొలాలకు వెళ్తారని మా సమస్యకు త్వరగా పరిష్కారం చూపిస్తారని ఆశతో ఉన్నామని వారు అన్నారు. ఈ సందర్భంలో గ్రామస్తులు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ బయట పొదలలో దాక్కున్నాడు.

## దేహశుద్ధి చేసిన స్థానికులు.




**వికారాబాద్ ఆగస్ట్ 17( రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ బయట పార్క్ లో ఆడుకుంటున్న చిన్నారుల తో అసభ్యంగా ప్రవర్తించిన జూనియర్ అసిస్టెంట్ నరేందర్.దేహశుద్ధి చేసి వికారాబాద్ పోలీసులకు అప్పగింత పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న రోహిత్ మహారాజ్



**బషీరాబాద్ ఆగష్టు 17(రిపబ్లిక్ న్యూస్)**
బషీరాబాద్ మండల కేంద్రములో ఆదివారం శివ ప్రసాద్ (మాజీ ఎంపీటీసీ) కుమారులు అజయ్ ప్రసాద్, విజయ్ ప్రసాద్ ల నూతన గృహ ప్రవేశానికి రోహిత్ మహారాజ్ కాంగ్రెస్ నాయకులతో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పవన్ ఠాకూర్, నరేష్ చౌహన్, ఉల్లప్ప,సిద్దు, రాజన్న హొటల్ రాములు, దన్ను, ఇషు, ఫిల్టర్ రఘు,రాము నాయక్, సబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొట్టుకుపోయిన కొండాపూర్ రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించిన అధికారులు.



**కొండాపూర్ 17 ఆగస్టు( ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిన్న కురిసిన భారీ వర్షం తో వచ్చిన వరద నీటి తో సిరికొండ మండలం లోని కొండాపూర్ గ్రామ శివరంలో చిక్మాన్ వాగు పైన ఉన్న వంతెన అప్రోచ్ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడంతో నేడు వంతెన ను ఆర్అండ్ బి ఈఈ శివరాం, డిఈ రాజేశ్వర్, డీఎల్పిఓ ఫణిందర్, ఎంపిడీఓ రవీందర్,ఎంపీవో సంతోష్ పర్యవేక్షించి అలాగే సిరికొండ నుండి రాంపూర్ వాగు చికమాన్ బ్రిడ్జి రోడ్డు మొత్తం గుంతలమయమైంది. రోడ్డుపై వెంటనే మొరం వేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక రోడ్డు వేయాలని గ్రామ పంచాయతీ సెక్రటరీకి చెప్పి త్వరగా మరమ్మత్తులు చేసి తాత్కాలిక రవాణా సౌకర్యం కల్పించాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంలో కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు షైక్ ఇమామ్, కంచం లక్ష్మణ్, జెల్ల సతీష్, బొడ్డు నవీన్, ఇమామ్, పవార్ ప్రవీణ్,రషీద్, రాజేశ్వర్,ఫెరోజ్, ఆఫీజ్, మంగరపు రమేష్, గంగన్న,శాపి,మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 17( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని చల్ గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రమ్య, గీతిక లు రాష్ట్ర స్థాయి వాలి బాల్ టోర్ని కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతాదేవి తెలిపారు. ఆదివారం జగిత్యాల మినీ స్టేడియం లో జరిగిన జిల్లా అండర్ 15 వాలీబాల్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో తమ పాఠశాల విద్యార్థినులు రమ్య, గీతికలు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రాహీంపట్నంలో ఈనెల 18,19తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను పిడి. వెంకట లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు

# రేపు బీజేపీ జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

## పాల్గొననున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు

## సమావేశం ను విజయవంతం చేయాలి

## యు. రమేశ్ కుమార్బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,



**వికారాబాద్ జిల్లా ఆగస్టు 17 (రిపబ్లిక్ న్యూస్)** రేపు జరగబోయేభారతీయ జనతా పార్టీ (బిజెపి) వికారాబాద్ జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేశ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ రేపు తేదీ 19 న వికారాబాద్ జిల్లా కేంద్రంలో లోని తేజా ఫంక్షన్ హాల్ లో వికారాబాద్ జిల్లా బిజెపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచంద్రరావు హాజరవుతున్నట్లుగా తెలిపారు. పార్టీ తరఫునుంచి నిర్వహించే ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండల కేంద్రంలో నీ బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వినాయక చవితి ఉత్సవ కమిటీ ఎన్నిక



**రాయికల్ పట్టణం ఆగస్ట్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో మార్కెట్ వాడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షుడిగా లింగంపెల్లి సుభాష్, ప్రధాన కార్యదర్శిగా దోనకంటి రాజేందర్, ఉపాధ్యక్షుడిగా సాకలి నర్సయ్య, క్యాషియర్ గా బట్టు ప్రవీణ్ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. రాజేష్, గంగారాజం, లక్ష్మీనర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి సోన్ పల్లిలో కూలిన ఇల్లు

## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.



**సోన్ పల్లి 17 ఆగస్ట్ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :** సిరికొండ మండలం సోన్ పల్లి గ్రామంలో నిన్న కురిసిన భారీ వర్షానికి సోదరువార సునీత అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో కూలిపోయింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ వెళ్లి పరిస్థితి గురించి తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేస్తామని, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా బోత్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే.గజేందర్ దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఈశ్వర్,ఆత్మ డైరెక్టర్ గాయక్వాడ్. రాజు, పడిగేలా. విజయ్, కంబ్లె. జ్యోతిభ. గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



**రాయికల్ పట్టణం. ఆగస్టు 17.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెప్మా ఆర్పీలు గురువారం రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ వినతిపత్రం సమర్పించారు. తమకు రావలసిన ఆరు నెలల జీతాలు ఇప్పించాలని, పీఆర్సీ అమలు చేయాలని వారు కోరారు. మెప్మా అధ్యక్షురాలు గాజంగి అనిత, కార్యదర్శి రమ్య, కోశాధికారి జయసుధ, అనూష, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# SATA ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**రాయికల్ పట్టణం. ఆగస్టు 17.( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణ వసులు సౌదీ అరేబియాలోని జెద్దాలో ఆగస్ట్ 15 సందర్భంగా శుక్రవారం తెలుగు అసోసియేషన్ (SATA) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. SATA వ్యవస్థాపకులు మల్లేశం పిలుపు మేరకు విజయవంతమయింది. రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ (రాయికల్) మాట్లాడుతూ.. కుల, మత భేదాలు లేకుండా రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో జెద్దా అధ్యక్షులు అంజాద్, ఉపాధ్యక్షులు మల్లేశం, సెక్రటరీ ఇమ్రాన్ పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# దారంతా చీకటి...!

## భయాందోళనలో ప్రజలు.. -వెలగని విద్యుత్ దీపాలు







**యాలాల ఆగస్టు 17 (రిపబ్లిక్ న్యూస్)**
వెలుగని విద్యుత్ స్తంభాల దీపాలతో యాలాల మండల కేంద్రం లోని పలు వీధులు అంధకారంగా మారాయి. రాత్రి వేళల్లో వీధి స్థంబాలకు విద్యుత్ దీపాలు వెలగక కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. దీనికి తోడు వర్షాకాలం ఉండడం తో విష సర్పాలు సంచరించే సమయం కావడం తో ప్రజలు భయపడుతూ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యాలాల మండల కేంద్రం లోని మీసేవ నుండి, గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు అలగే కోట్ల కు వెళ్లే వీధి, కుర్వ గల్లీ లో, మరియు కుర్వ గల్లీ నుండి బస్టాండ్ వెళ్లే దారి పూర్తిగా అంధకారం గా మారింది. ఎస్. సీ. వసతి గృహం నుండి మండల కేంద్రానికి వచ్చే దారి ఇలా యాలాల మండల కేంద్రం లో అన్ని వీధులు వీధి దీపాలు వెలగక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నమని గ్రామస్తులు తెలిపారు. వెంటనే సమస్యను పరిష్కారం చేసి విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని వాపోతున్నారు.

# అంకితభావంతో పనిచేసినవారికి గుర్తింపు

### -ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఆర్ఎస్‌లో ముందంజ

### - ఎంఈఓ నర్సింగ్ రావుకు పీఆర్టీయూ నేతల సన్మానం

### - మండల అధ్యక్షుడు పోల నవీన్ కుమార్



**పెద్దేముల్, ఆగస్టు 15(రిపబ్లిక్ న్యూస్):** అంకిత భావంతో పని చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పోల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా ఉత్తమ ఎంఈఓగా ఎన్నికైన నర్సింగ్ రావును పీఆర్టీయూ సంఘం తరపున శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్, వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విధుల పట్ల అంకితభావంతో నిక్కచ్చిగా పనిచేసే ప్రతి ఒక్కరిని ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు. మండలంలో ఎంఈఓ నర్సింగ్ రావు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనంగా ఉన్నతాధికారులు నర్సింగ్ రావు సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఎంఈఓగా ఎంపిక చేశారని చెప్పారు. ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఆర్ఎస్‌లో మండలాన్ని ముందంజలో ఉండేలా కృషి చేశారని చెప్పారు. ఉత్తమ ఎంఈఓగా ఎంపిక కావడం హర్షనీయమని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గద్దె గోపాల్, నాయకులు శ్రీనివాస్, గంజి బందెప్ప, శివకుమార్, సురేష్, శివ కుమార్, గోపికృష్ణ, రమేష్, విజయ నర్సింహులు, బీరప్ప, వెంకట్ రాములు రవీందర్ రెడ్డి, రమణ రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వివరాలను పోలీసు శాఖ

# ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలి

### - జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17 ( రిపబ్లిక్ న్యూస్)**
వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ లో నమోదు చేసుకోవాలని,ఈ సమాచారం ద్వారా పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు http://policeportal.tspolice.gov.in అనే సైట్ లో వివరాలు పొందు పరచి,అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ లో అందించాలని సూచించారు. అదేవిధంగా గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలని షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల్లో గాని శోభాయాత్రలో గాని డీజే బాక్స్ లను ఏర్పాటు చేయరాదు.విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందుగానే సమాచారం అందించాలని, తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ జాగ్రత్త వహిస్తుందని, మండపాల నిర్వహకుల, ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలను ఫోన్ నెంబర్లతో సహా సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు.గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం,శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా నినాదాలు చేయకూడదని, శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధమని ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు.

## జీవితం పై విరక్తి చెంది

# బావిలో దూకి మహిళా ఆత్మహత్య

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 17(రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చల్లా రాజమ్మ,( 78 )అనే ఆమె గత కొన్ని సంవత్సరాలుగా బీపీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, అదే క్రమంలో ఆమె ఇట్టి వ్యాధి. కారణంగా మనసికంగా కృంగి పోయి తన జీవితం పై విరక్తి చెంది, శనివారం మధ్యాహ్నాం ఆమె తన ఇంటికి సమీపంలో ఉన్న ఒక చేద బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదని ఆమె కొడుకు చల్లా గంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## రెజాంగ్లా రజ్ కలశ యాత్ర ను

# విజయవంతం చేయండి

### యాదవ శౌర్యానికి నివాళి - దేశభక్తికి నిదర్శనం

### పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకుల పిలుపు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 17(రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జిల్లా యాదవ సంఘము అధ్యక్షులు మేకల మల్లేశం మారం తిరుపతి సంధినేని రాజేందర్ ఓదెలు యాదవ్ లు మాట్లాడుతూ 1962 లో భారత–చైనా యుద్ధంలో 3000 మంది చైనా సైనికులను ఎదుర్కొని 1400 మందిని మట్టుబెట్టి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 114 మంది యాదవ వీరయోధుల స్మరణార్థంగా అహిర్ యాదవ్ రెజిమెంట్ స్థాపన కోసం బీహార్ నుండి యాత్ర ను ప్రారంభించారు ఈ యాత్ర 122 రోజుల కలశ యాత్ర ఇప్పటికే 28 రాష్ట్రాలు దాటి ఆగస్టు 9న నారాయణపేట వద్ద తెలంగాణలోకి ప్రవేశించింది ఇందులో భాగంగా సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కు చేరుకుంటుంది దుబ్బపల్లి నుండి ర్యాలీ పెద్దపల్లి పట్టణ కమాన్ మీదుగా జండా చౌరస్తా కు చేరుకుంటుంది జండా చౌరస్తా వద్ద యుద్ధ వీరుల కలశానికి ఘన నివాళు లు అర్పించి అనంతరం జండా చౌరస్తా నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఉంటుంది కావున యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో యాదవ సంఘము జిల్లా ఉపాధ్యక్షులు దారబోయిన నరసింహ సిలారపు పర్వతాలు ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, జంగ మహేందర్, బత్తిని లక్ష్మణ్ యూత్ జిల్లా అధ్యక్షులు అట్లా సాగర్ యూత్ ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## హక్కుల సాధనకై ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - చెన్నూరి సమ్మయ్య, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగష్టు 17. (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
నిరుపేదల హక్కుల సాధన కోసం మందకృష్ణ మాదిగ పోరాటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములై ఆయన వెంట నడవాలని మంచిర్యాల జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య చెన్నూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ నెల 20న చెన్నూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న నియోజకవర్గ సదస్సులో పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ పాల్గొంటున్నారని, వికలాంగులు, వితంతువులు, వృద్ధుల పెంక్షన్ల పెంపుతో పాటు నిరుపేదల హక్కుల సాధనే ప్రధాన లక్ష్యంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడుతున్నాడని, కావున ప్రతీ ఒక్కరూ ఆయనకు అండగా నిలిచి హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని చెన్నూరు సమ్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ చెన్నూరు ఇంచార్జ్ జీడీ సారంగం మాదిగ, కోటపల్లి మండల ఇంచార్జ్ రాసపాక మల్లేష్ మాదిగ, చాకినారపు మల్లేష్ మాదిగ, చెన్నూరి శ్రీనివాస్ మాదిగ, వేముల రమేష్ మాదిగ, తగరం చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత పేద ప్రజల్లో ఆనందం







**రాయికల్ రురల్ ఆగస్ట్ 17 (రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ తెలంగాణలో పదేళ్ల తర్వాత గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల్లో ఆనందం కనిపిస్తుందని మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండలం లచ్చక్కపేట గ్రామానికి చెందిన దారు తిరుపతికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆదివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాట్లవాయి గ్రామస్థులు ఎమ్మెల్యే సంజయ్ కు కృతజ్ఞతలు

**రాయికల్ రురల్ ఆగస్ట్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామస్థులు, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి, గ్రామంలోని హనుమాన్ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, రూ.1,75,000 బకాయి బిల్లు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఆకుల మల్లేశం, బియ్యాల వేంకటేశ్వరరావు, కమిటీ అధ్యక్షుడు చెట్పల్లి రాజు, రామచంద్రం, గంగారెడ్డి, గంగాధర్, తదితరులుపాల్గొన్నారు.



## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నలువాల తిరుపతి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17( రిపబ్లిక్ న్యూస్)** భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నలువాల తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గత 25 ఏళ్లు గా బిజెపి లో క్రమశిక్షణ కలిగిన కార్యకర్త గా గుర్తింపుతో మండల యువమోర్చ, కరీంనగర్ జిల్లా యువమోర్చ ఉపాధ్యక్షులు గా, బిజెపి మండల అధ్యక్షుడిగా, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి గా సమర్థవంతంగా భాద్యతలను నిర్వహించి, పార్టీ అభివృద్ధికి నలువాల తిరుపతి కృషిచేసిన నేపథ్యంలోనే తిరుపతి ని బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్య నారాయణరావు, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు లకు ధన్యవాదాలు తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్



**రాయికల్ రురల్ ఆగస్ట్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ సత్యప్రసాద్శనివారం పరిశీలించారు. రాయికల్ మండలం బోర్నపెల్లి వంతెన, మైతపూర్ బ్రిడ్జి మరియు నియోజకవర్గ పరిధిలోని సారంగాపూర్ మండలం రేచపల్లి ప్రాంతాలను సందర్శించి పరిస్థితినిసమీక్షించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నీటిమట్టం పెరుగుతున్న వాగులు, వంతెనలు, చెరువులు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా గంగాధర్



**రాయికల్ రూరల్ ఆగస్ట్ 17 (రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం మోరపెల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నారెల్లి గంగాధర్ శుక్రవారం జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అలాగే ఉపాధ్యక్షుడిగా ఐలవేణి లింగన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైనఅధ్యక్షుడు, ఉపాధ్యక్షులను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

## తగ్గుముఖం పట్టిన వరద ఉధృతి..బారీకేడ్ల తొలగింపు



**రాయికల్ రూరల్ ఆగస్ట్ 17 (రిపబ్లిక్ న్యూస్ )**జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో పలు కాలువలు, ఉప కాలువలు పొంగిపొర్లాయి. రాయికల్ మండల్ మైతాపూర్- పైడిమడుగు గ్రామాల మధ్య ఉన్న వాగుతో పాటు మైతాపూర్ - అయోధ్య గ్రామాల మధ్య ఉన్న వాగులు శనివారం ఉదయం నుంచి పొంగిపొర్లాయి. దీంతో అధికారులు బారీకేడ్లను ఏర్పాటు చేయగా, సాయంత్రం వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో ఎంపీడీవో చిరంజీవి జిపి సిబ్బంది సహాయంతో బారీకేడ్లనుతొలగించారు.

# వార్ - 2 చిత్రం విడుదల చెయ్యనివ్వనంటూ

# ఎమ్మెల్యే దగ్గుపాటి ఆడియో వైరల్

- జూనియర్ ఎన్టీఆర్ చిత్రం పై వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన దగ్గుపాటి
- దగ్గుపాటి ఇంటి ముందు ఎన్.టి.ఆర్ అభిమానులు రచ్చ రచ్చ
- ఎమ్మెల్యే ఫ్లెక్సీలు చింపిన ఎన్టీఆర్ అభిమానులు












**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్)** వార్ - 2 సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నోరు పారేసుకున్న ఆడే ఒకటి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. వార్ - 2 సినిమా రావాలని ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు గుత్తా ధనంజయ నాయుడు ఫోన్ చేయగా ... ఆయనతో మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ ను దగ్గుపాటి ప్రసాద్ బండ బూతులు తిట్టాడని ఒక ఆడియో వైరల్ అవుతుంది. ఈ ఆడియో విన్న జూనియర్ ఎన్టీఆర్ అభిమాని ఎవరికైనా రక్తం మరుగుతుంది. అందుకే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై మండిపడుతున్నారు. అందులో భాగంగానే ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మెల్యే ఇంటి ముందు ఎన్.టి.ఆర్ అభిమానులు ఆందోళన చేపట్టారు. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ - 2 చిత్రం విడుదల చెయ్యనివ్వనంటూ ఎమ్మెల్యే దగ్గుబాటి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి అంటూ ఆందోళన చేశారు. ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలంటూ వారు డిమాండ్ చేశారు. తాము ఎన్టీఆర్ అభిమానులుగా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించామని పోలీసులతో అభిమానులు వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్యే ఎన్టీఆర్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు. వెంటనే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు. అనంతరం పోలీసులు అభిమానులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్ అంటూ దగ్గుబాటి ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే దగ్గుపాటి ఫ్లెక్సీలను అభిమానులు చింపేశారు. అర్బన్ ఎమ్మెల్యే ఇంటి ముందు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.

# కీ.శే. పల్లె ఉమాకు

## ఘన నివాళులర్పించిన కుటుంబ సభ్యులు

### పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి శ్రేణులు అభిమానులు











**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన ఉమా ఘాట్ వద్ద మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల సంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి,మాజీ మంత్రి వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి ఆయన సతీమణి సౌభాగ్యరాణి ,మనుమడు,మనుమరాలు వియాన్ , వన్స్ లు పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వీరితో పాటు పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ముద్దు పార్టీ లక్ష్మీనారాయణ బంధువులు ,బాలాజీ ఎడ్యుకేషన్, పివికెకే విద్యాసంస్థల ఉద్యోగులు, సిబ్బంది పల్లె ఉమా జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. పల్లె ఉమా పేదలకు చేసిన సేవలు ఎనలేనివని పలువురు ఉద్యోగులు సిబ్బంది కొనియాడారు. నగరంలో పి వి కే ఇంజనీరింగ్ కళాశాల ఉద్యోగులు సిబ్బంది, బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో పలు వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రులు నగరంలోని పలుచోట్ల పేదలకు పండ్లు బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో టిడిపి శ్రేణులు పల్లె అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పల్లె ఉమా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. పల్లె ఉమా పుట్టపర్తి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలను ఆదుకున్నారని వారు గుర్తు చేశారు. భవిష్యత్తులో పల్లె ఉమా ట్రస్ట్ ద్వారా వారి కుటుంబ సభ్యులు నియోజవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలు పొందాలని ఆకాంక్షించారు. పుట్టపర్తి, బుక్కపట్నం, నల్లమాడ, ఓడి చెరువు, ఆమడగూరు మండలాల్లో పల్లె ఉమ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## గాజువాక వినియోగదారుల ఫోరం లోగో ఆవిష్కరణ



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్)** గాజువాక వినియోగదారుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు కార్యాలయం లో వారి చేతులు మీదుగా అసోసియేషన్ లోగో ఆవిష్కరణ జరిగింది.అధ్యక్షులు, తెలగారెడ్డి పుల్లయ్య నాయుడు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. సందర్భంగా పుల్లయ్య నాయుడు మాట్లాడుతూ... ప్రజా సమస్యల తమ దృష్టికి తీసుకు వస్తామని వాటి పరిస్కారం కోసం మీ సహకారం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నా దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల మీద తప్పకుండ ద్రుష్టి సారిస్తానని అసోసియేషన్ కు నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. కార్యవర్గానికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి. అతికినిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి,సాలిన ఈశ్వరరావు,దూపం సత్యనారాయణ,అమరాపిని రమణ,బమ్మిడి శివ, మన్మధరావు, కట్టా శేఖర్, దొడ్డి రామక్రిష్ణ, కె. మళ్ళికేశరరావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వినియోగదారుల ఫోరం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లయ్య నాయుడుని పల్ల శ్రీనివాసరావు అభినందించారు.

## ఫ్లడ్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉండాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు17 (రిపబ్లిక్ న్యూస్)**ఫ్లడ్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. ఆదివారం సాయంత్రం రామలింగేశ్వర నగర్ సాయిరాం కట్ పీసెస్ వీధి చివర గల రిటైనింగ్ వాల్ వద్ద ఫ్లోడ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వరద ముంపు ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలుగా ఫ్లడ్ రెస్పాన్స్ టీం లను అక్కడ మూడు షిఫ్ట్ లలో అందుబాటులో ఉండాలని, మిషనరీ అంతా దానికి తగ్గట్టుగా అందుబాటులో ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బంది తలెత్తని ఇవ్వకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com